# Uniform Distributed to Security Guards at Dravidian University on 04th December 2019

తేది:04.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు తన ఛాంబర్‌లో సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వర్శిటీ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న సిబ్బందికి యూనిఫామ్ దుస్తులు, బెల్టులు, షూష్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది యూనిఫామ్ దుస్తులు ధరించి క్రమశిక్షణ, నియమ నిబద్ధత కలిగి వృత్తికి గౌరవాన్ని సాధించిపెట్టాలన్నారు. వర్శిటీలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూస్తూ వర్శిటీలో భద్రతను కట్టుదిట్టం చేసేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్క సెక్యూరిటీ గార్డు తమ వృత్తికి వన్నె తీసుకునిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

